
అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 351 ఎడిటర్: కె.యువరాజ్ గురువారం 1-10-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు




## అమెరికా, సింగపూర్‌లలో కేటీఆర్ పెట్టుబడులు

**- ఇది అబద్ధమైతే నా పేరు మార్చుకుంటా - కేటీఆర్‌కు దమ్ముంటే ఆయన ఆస్తులు, బంధువుల ఆస్తులపై శ్వేతపత్రం అడగాలి - దళితుడిని అధ్యక్షా అని పిలవాల్సి వస్తుందనే రెండున్నరేళ్లుగా కేసీఆర్ అసెంబ్లీకి రావట్లే**

**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (వన్‌నేషన్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అమెరికా, సింగపూర్‌లలో పెట్టుబడులు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. హైటెక్ సిటీ పరిసర ప్రాంతాల్లో ఉన్న మూడు దక్కన్ సెరాయ్ ఫైవ్‌స్టార్ హోటళ్లు, ఎట్ హోమ్ సర్వీస్ అపార్ట్‌మెంట్ కూడా కేటీఆర్‌వేనన్నారు. ఆంధ్రావాళ్ల పేరుమీద ఉన్న ఈ రూ.వేల కోట్ల విలువైన ఆస్తులు ఆరు నెలల కిందటే కేటీఆర్ పేరుమీదికి మారాయని తెలిపారు. మూడు దక్కన్ సెరాయ్ హోటళు కేటీఆర్, ఆయన భార్య, అత్త పేరుమీద ఉన్నట్లు తాను నిరూపించలేకపోతే తన పేరు మార్చుకుంటానన్నారు. కేటీఆర్‌కు దమ్ముంటే ఆయన ఆస్తులతోపాటు కేసీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావు, ఆయన బంధువుల ఆస్తులపై శ్వేతపత్రం అడగాలని సవాల్ చేశారు. బుధవారం సిరిసిల్లలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "తండ్రీ కొడుకులం కలిసుండటానికి హైదరాబాద్‌లో యోగ్యమైన ఇల్లు లేక.. తన తండ్రి చెట్ల కింద,

4లో



## పేదలకు 52 వేల కోట్ల ఆస్తి

**- 60 వేల మందికి పట్టాల క్రమబద్ధీకరణ - ఇక మీకంటూ సొంత ఇల్లు.. అమ్ముకోవద్దు.. - సెక్యూరిటీగా ఉంచి పరిశ్రమలు పెట్టుకోండి - బెజవాడ-గుంటూరు-అమరావతి అన్‌స్టాపబుల్**

**విజయవాడ, సెప్టెంబర్ 30 (వన్‌నేషన్):** ఎవరికి ఇష్టం ఉన్నా, లేకపోయినా అమరావతిని అడ్డుకోలేరని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఒకవేళ ఎవరైనా అందుకు ప్రయత్నిస్తే అమరావతే వారి అంతు చూస్తుందని ఆయన హెచ్చరించారు. ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన 26 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసే 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం బుధవారం విజయవాడ ఎంబీపీ స్టేడియంలో జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. 'రాష్ట్రవ్యాప్తంగా పేదలకు క్రమబద్ధీకరించిన ఇళ్ల పట్టాల ద్వారా రూ.52 వేల కోట్ల ఆస్తిని అందించాం. దశాబ్దాలుగా ఇల్లు ఉన్నా సొంతం అని చెప్పుకోవటానికి లేదు. మీ బాధను, అభద్రతా భావాన్ని చూసి రాష్ట్రంలో 60 వేల మందికి పట్టాలు అందించాం." అని చంద్రబాబు తెలిపారు. పుష్కరాల నాటికి కృష్ణా, గోదావరి నీటిని పుష్కలంగా తీసుకొస్తామన్నారు. రానున్న రోజుల్లో కరువు అనేది కనిపించకుండా కృష్ణాడెల్టా, రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలుగా మహిళలు సత్తా చాటుతున్నారని, విశాఖపట్నం, విజయవాడలో మహిళా పారిశ్రామికవేత్తలు పెరుగు తున్నారని చెప్పారు. రానున్న

2లో

## నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (వన్‌నేషన్):** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం జరగనుంది. సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం ప్రారంభం కానుంది. అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు తగిన సమాచారంతో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. సమావేశంలో ఉద్యోగులు, పెన్షనర్ల కరువు భత్యాల(డీఏ)పై చర్చ జరగనుంది. దసరా నుంచి రెండు డీఏలను అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో డీఏలకు క్యాబినెట్ ఆమోదం తెలపనుంది. ధరణి, 22-ఏ, ఇతర రెవెన్యూ శాఖ అంశాలు, సాగునీటి పారుదలపై చర్చించే అవకాశాలున్నాయి. క్యాబినెట్ సమావేశంలో సిరిసిల్లలోని సుందరయ్య నగర్, బద్దం ఎల్లారెడ్డి నగర్, రాజీవ్ నగర్, పద్మానగర్‌లలో ఉన్న ఆరు వేల ఇళ్లకు హక్కులు కల్పించే అంశంపై చర్చించే అవకాశం ఉంది. కాలనీలు ఏర్పాటై 30-40 ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు అక్కడుంటున్న వారి ఇళ్లకు సంబంధించి క్రయ విక్రయాలు, వారసత్వ బదిలీ చేసుకునేందుకు అవకాశం లేదు. ఈ మేరకు అక్కడుంటున్న వారి ఇళ్లపై వారికే పూర్తి హక్కులు కల్పించేలా క్యాబినెట్‌లో ఆమోదం తెలిపే అవకాశం ఉందని తెలిసింది. మరోవైపు ఈషా ఫౌండేషన్‌కు కొంత భూమిని కేటాయించేందుకు అవకాశం ఉందని, సంబంధిత ఫైలు క్యాబినెట్ అజెండాలో ఉందని సమాచారం.

## యువత ఉద్యోగాల కల సాకారం చేస్తాం

**- ప్రభుత్వ ప్రధాన అజెండా కూడా అదే - 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం - రాజకీయ నిరుద్యోగులే డీఎస్సీపై ఆరోపణలు చేస్తున్నారు - విద్యా వ్యవస్థలో మార్పులు తేవడం నాకు ముఖ్యం - సౌత్ కాంక్లేవ్‌లో మంత్రి లోకేశ్**



**అమరావతి, సెప్టెంబర్ 30 (వన్‌నేషన్):** 'యువత మమ్మల్ని అడుగుతున్న ఒకే ఒక్క విషయం ఉద్యోగాల కల్పన. అందుకే మా ప్రభుత్వం ఉద్యోగాల కల్పనను ప్రధాన అజెండాగా పెట్టుకుంది. సీఎం నుంచి అన్ని స్థాయిల్లోని ఉద్యోగులు ఆ అజెండాపైనే పనిచేస్తున్నారు. యువత కలల సాకారం కోసమే 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం నిర్ణయించాం' అని విద్యాశాఖ మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. బుధవారం కేరళంలోని కొచ్చిలో జరిగిన ఇండియా టుడే సౌత్ కాంక్లేవ్‌లో లోకేశ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ.. డీఎస్సీపై రాజకీయ నిరుద్యోగులే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. క్వాంటమ్ అనేది ఊహకాదని, ఆ నెక్ట్స్ జనరేషన్ టెక్నాలజీని ఏపీ అందిపుచ్చుకుందని అన్నారు. తొలి 156 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. 'సర్'పైనా తన అభిప్రాయాన్ని తెలిపారు. వ్యవస్థను

3లో


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.



9948222240

# 'సుప్రీం' తీర్పు వచ్చేవరకు భూమిని పరిరక్షించాలి

## ప్రభుత్వానికి జిపిఏ హక్కుదారుడు భరతకవి అశోక్ విజ్ఞప్తి




కూకట్‌పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (వన్‌నేషన్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్పల్లిలో 1873లోనే పబ్లిక్ లీజ్ అగ్రిమెంట్ పట్టా పొందిన సర్వే నం.806, 1007 నుంచి 1075కి చెందిన 2,131 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోని పరిరక్షించాలని ఆ భూమి జిపిఎ హక్కుదారుడు భరతకవి అశోక్ వేడుకొన్నారు. బుధవారం హైదరాబాద్ బషీరాబాగ్ ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఆ భూమి కబ్జాదారుల కబంధహస్తాల్లో కూరుకుపోయిందన్నారు. సుప్రీంకోర్టులో సదరు భూమిపై కేసు పెండింగ్లో ఉన్నా పలు సంస్థలు, వివిధ రంగాల ప్రైవేట్ వ్యక్తులు కన్నేసి, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. మొత్తం భూమిలోని 695 ఎకరాల్లో ఇష్టానుసారంగా అక్రమ భవనాలను కూల్చేయాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కబ్జాదారుల నుంచి భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా సిఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యం చేసుకొని, సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో భూ హక్కుదారులు సయ్యద్ అబ్దుల్లా, మీర్ హైదర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ డిస్ట్రాక్షన్స్‌కు చెక్.. బాల్యంలో సాహితీ వెలుగులు నింపుతున్న 'చిల్డ్రన్స్ వరల్డ్'!



కూకట్‌పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (వన్‌నేషన్): వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో పిల్లల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనా ధోరణిని పెంపొందించడమే మనం భవిష్యత్తు తరాలకు ఇచ్చే అత్యంత విలువైన కానుక అని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు స్పష్టం చేశారు. ప్రముఖ త్రైమాసిక పత్రిక 'చిల్డ్రన్స్ వరల్డ్' నూతన సంచికను బుధవారం ఆయన అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య నిత్యానందరావు మాట్లాడుతూ.. విద్యార్థులలోని అంతర్లీన ప్రతిభను వెలికితీసి, వారిని భావిభారత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో 'చిల్డ్రన్స్ వరల్డ్' చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. నేటి డిజిటల్ యుగంలో పిల్లలు అధికంగా స్క్రీన్ టైమ్‌కు అలవాటుపడుతున్న తరుణంలో, వారిని సాహిత్య పఠనం వైపు మళ్లించేందుకు పత్రిక యాజమాన్యం చేస్తున్న కృషిని ప్రశంసించారు. పిల్లల స్వేచ్ఛా ఆలోచనలకు, సాహిత్య వ్యక్తీకరణకు సరైన వేదికను కల్పించడం ద్వారా వారి వ్యక్తిగత వికాసంతో పాటు దేశాభివృద్ధికి బలమైన పునాది పడుతుందని ఆకాంక్షించారు.

ఈ పత్రిక పిల్లలు రాసిన కథలు, కవితలతో పాటు అనుభవజ్ఞులైన రచయితలు, విద్యావేత్తల విలువైన మార్గదర్శక వ్యాసాల కలయికతో ఒక ప్రత్యేక 'హైబ్రిడ్ విద్యా వేదిక'గా నిలుస్తోందని వెల్లడించారు. సమాజ శ్రేయస్సు కోసం స్వచ్ఛందంగా సేవలందిస్తున్న మేనేజింగ్ ఎడిటర్ మక్కపాటి చంద్రశేఖరరావు, చీఫ్ ఎడిటర్ పి.ఎన్. భాను ప్రకాష్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజంపేట రాజధాని రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ దీపిక, తెలుగు ఉపాధ్యాయురాలు కవిత, స్కూల్ కోఆర్డినేటర్ కామేశ్వరి, లాల్ గాడి మల్కాజ్‌గిరి హిందీ పండితురాలు పాముల మాధవి, ఇన్వెస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్, షాజహాన్ మరియు ప్రముఖ జర్నలిస్ట్ సముద్రాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ ప్రింట్ మీడియాను ఆధునిక విద్యా లక్ష్యాలతో మేళవిస్తూ, రాబోయే తరాల ఆలోచనాపరులను, నవ సమాజ నాయకులను తీర్చిదిద్దడంలో 'చిల్డ్రన్స్ వరల్డ్' తనదైన ముద్ర వేస్తోందని ఆవిష్కరణ సభ ప్రతినిధులు కొనియాడారు.

# మేడ్చల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ A-బ్లాక్ అధ్యక్షుడిగా మాట్ల క్రాంతి కుమార్

## అణగారిన వర్గాల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తా: మాట్ల క్రాంతి కుమార్



జవహర్ నగర్, సెప్టెంబర్ 30 (వన్‌నేషన్): మేడ్చల్ నియోజకవర్గం ఎస్సీ సెల్A-బ్లాక్ అధ్యక్షుడిగా మాట్ల క్రాంతి కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాట్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ తనకు ఎస్సీ సెల్ A-బ్లాక్ అధ్యక్షుడిగా తన నియామకం ఒక పదవి మాత్రమే కాదని, గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానం రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాని మాట్ల క్రాంతి కుమార్ పేర్కొన్నారు. అణగారిన వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాన కొండూరు ఎమ్మెల్యే టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్రచైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# ఘనంగా ప్రోఆర్క్ 20 వసంతాల వేడుకలు

## - నూతన ఆవిష్కరణలు, ఉద్యోగుల శ్రేయస్సే లక్ష్యంగా రెండు రోజుల సమ్మేళనం




హైదరాబాద్, సెప్టెంబర్ 30 (వన్‌నేషన్): డేటా, ఏఐ, మైక్రోసాఫ్ట్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ ద్వారా ఆధునికీకరణ, భద్రత, వృద్ధికి తోడ్పడుతున్న ప్రముఖ విశ్వసనీయ సాంకేతిక భాగస్వామి 'ప్రోఆర్క్' తన 20వ వార్షికోత్సవాన్ని శంషాబాద్, పెద్దాషాపూర్ లోని సెరీన్ రిసార్ట్స్ & కన్వెన్షన్స్‌లో రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రోఆర్క్ సీఈవో సంతోష్ కావేటి మాట్లాడుతూ ఇరవై ఏళ్ల క్రితం ప్రోఆర్క్ ఒక సాధారణ నమ్మకంతో ప్రారంభమైందన్నారు. సరైన వ్యక్తులు ఒక లక్ష్యం కోసం కలిసి పని చేస్తే సాంకేతికత ఇచ్చే వాగ్దానానికి వ్యాపారంలో అది వాస్తవంగా అందించే ఫలితాలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చగలమని బలంగా నమ్మామన్నారు. క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ, ప్రస్తుత ఏఐ వరకు చోటుచేసుకున్న ప్రతి సాంకేతిక విప్లవంలోనూ ఆ నమ్మకమే మమ్మల్ని ముందుకు నడిపించిందని తెలిపారు. ఈ మైలురాయి మా ఉద్యోగుల నిబద్ధతకు, క్లయింట్ల నమ్మకానికి, మా ప్రయాణంలో భాగమైన మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలకు దక్కుతుందన్నారు. ప్రస్తుతం ఏఐని కేవలం ప్రయోగ దశ నుంచి ప్రత్యక్ష వినియోగంలోకి తీసుకువస్తున్న తరుణంలో మా లక్ష్యం ఒక్కటేనన్నారు, మరియు అది బలమైన పునాది నిర్మించడం, వ్యాపారాన్ని సురక్షితంగా ఉంచడం, దీర్ఘకాలిక ఫలితాలను అందించడం అన్నారు. ప్రోఆర్క్ ప్రయాణంలో అత్యంత ఉత్తేజకరమైన అధ్యాయం ఇంకా ముందుందన్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధుల ఆధ్వర్యంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతపై కీనోట్ సెషన్, బిజినెస్ షోకేస్, సాంస్కృతిక వేడుకలతో పాటు ఆరోగ్యాన్ని ప్రోత్సహించే 5కే రన్ నిర్వహించారు. రెండు దశాబ్దాల ప్రస్థానాన్ని పునఃసమీక్షించుకోవడానికి, ఉద్యోగుల మధ్య అనుబంధాలను బలోపేతం చేయడానికి, సంస్థ సాధించిన విజయాలను సంబరంగా జరుపుకోవడానికి దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరూ ఈ వేడుకల్లో ఒకే వేదికపైకి వచ్చారు. ఈ కార్యక్రమం మైక్రోసాఫ్ట్ ఏఐ విభాగం ప్రతినిధులు సందీప్ శ్రీవాస్తవ, ప్రేరణ నాయక్ ల స్ఫూర్తిదాయక కీనోట్ ప్రసంగంతో ప్రారంభమైంది. వేగంగా ఎదుగుతున్న కృత్రిమ మేధ ముఖచిత్రం, సరికొత్త ఆవిష్కరణలు, టెక్నాలజీ-వ్యాపార రంగాల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న నూతన అవకాశాలపై వారు ఉద్యోగులకు విలువైన సూచనలు, సమాచారాన్ని అందించారు.

అనంతరం 'ప్రోఆర్క్ డిస్కవరీ ఎక్స్‌పీరియన్స్' పేరుతో నిర్వహించిన ఇంటరాక్టివ్ బిజినెస్ షోకేస్ ఉద్యోగులను విశేషంగా ఆకట్టుకుంది. సంస్థ అందిస్తున్న విభిన్న సేవా రంగాలు, క్లయింట్ విజయగాథలు, సాధించిన ఆవిష్కరణలను లోతుగా తెలుసుకోవడంతో పాటు వివిధ విభాగాల మధ్య పరస్పర సమన్వయాన్ని పెంపొందించుకోవడానికి ఇది ఎంతగానో దోహదపడింది. సాయంత్రం నిర్వహించిన గాలా వేడుక ప్రోఆర్క్ ప్రస్థానం, విజయాలు, ఉద్యోగుల కృషికి అద్దం పట్టింది. నాయకత్వ ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, అవార్డులు & రివార్డులు, ఉద్యోగుల వినోద కార్యక్రమాలతో సాగింది. రెండు దశాబ్దాల విజయోత్సవాన్ని పురస్కరించుకుని ఉద్యోగులలో ఐక్యత, పండుగ వాతావరణం వెల్లివిరిసింది.

ప్రోఆర్క్ సామాజిక బాధ్యత విభాగమైన యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యం, శ్రేయస్సు, సమాజ హితాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన 5కే రన్‌తో ఈ వేడుకలు ముగిశాయి. ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా ఈ రన్‌లో పాల్గొన్నారు. వృత్తిపరమైన ఎదుగుదలతో పాటు ఆరోగ్యం, శ్రేయస్సుకు ఇస్తున్న ప్రాధాన్యతను చాటిచెప్పారు. ఈ వేడుకలు గత రెండు దశాబ్దాలుగా ప్రోఆర్క్ సాధించిన ఘన విజయాలను నెమరువేసుకోవడానికి, సంస్థ నిరంతర విజయానికి కృషి చేస్తున్న ఉద్యోగుల ప్రతిభను గౌరవించుకోవడానికి ఒక చక్కటి వేదికగా నిలిచాయి. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259



# పేదలకు 52 వేల కోట్ల ఆస్తి

(1వ పేజీ తరువాయి)

రోజుల్లో విజయవాడ-అమరావతి-గుంటూరు.. అన్‌స్టాపబుల్ సిటీగా మారిపోతుందని వివరించారు. "విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిన పెట్టాం. ఆశీర్వదించండి. మా గెలుపు మీ బాధ్యత. మీ బాధ్యత మాది. ఎన్నికల సందర్భంలో ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేశాం. మిత్రుడు పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో దూసుకుపోతోంది. విశాఖపట్నంలో 28 వేలు, మంగళగిరిలో 5,800, విజయవాడలో 26 వేల మందికి.. ఇలా మొత్తం 60 వేల మందికి క్రమబద్ధీకరణ చేసిన పట్టాలిచ్చాం. ఒక లబ్ధిదారుడికి సగటున 130 చదరపు గజాల స్థలం ఇచ్చాం. దీని విలువ రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉంది. కొంతమందికి రూ.2 కోట్లు కూడా విలువ చేస్తుంది. లబ్ధిదారుల సంతోషం చూస్తుంటే.. అన్ని పండుగలు ఒకేసారి జరుపుకొంటున్నట్టుగా ఉంది. పేదలంతా ఆనందంగా ఉంటే అదే నిజమైన అభివృద్ధి. ఇది ఎన్డీఏ సిద్ధాంతం. విశాఖపట్నం, మంగళగిరి, వట్టిచెరుకూరు, శెట్టిపల్లి, కైకలూరు, అమలాపురం తదితర చోట్ల 120 సంవత్సరాలుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపాం."

"గత వైసీపీ ప్రభుత్వం విధ్వంస పాలన చేసింది. పట్టాదారు పాసు పుస్తకాలపై వాళ్ల బొమ్మలేసుకున్నారు. ఇప్పుడు మేం ఇస్తున్న పట్టాదారు పాసు పుస్తకాలను రాజముద్రతో ఇస్తున్నాం. ఒక్క రూపాయి తీసుకోకుండా క్రమబద్ధీకరిస్తున్న ఇంటి పట్టాలను అమ్ముకోవద్దు. అవసరమైతే వాటిని సెక్యూరిటీగా పెట్టుకుని పరిశ్రమలు పెట్టుకుని పైకి రండి. సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్రంలో రూ.వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. రాయలసీమకు జీవనాడి లాంటి హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేశాం. వెలుగొండ ప్రాజెక్టు తొలిదశ పనులు పూర్తిచేసి నల్లమల సాగర్‌కు ఏడు టీఎంసీల నీటిని తీసుకొచ్చాం. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు నీటిని తీసుకెళ్లాం. రాయలసీమను ప్రపంచంలోనే హార్టీ కల్చర్ హబ్ గా చేసేందుకు రూ.లక్ష కోట్లు ఖర్చు పెడుతున్నాం. గోదావరి నీళ్లు 3 వేల నుంచి 5 వేల టీఎంసీలు సముద్రం పాలవుతోంది. మార్చి నాటికి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. ఆ తర్వాత పోలవరం కుడికాల్వ ద్వారా విజయవాడకు ప్రతిరోజూ 2 టీఎంసీల నీటిని అందిస్తా. ఇక కరువు అనే మాట లేదు. నాకల గోదావరి-కావేరి నదుల అనుసంధానం చేయటం. ఇది జరిగితే దక్షిణ రాష్ట్రాలకు నీటి కొరతే ఉండదు. ఇంటికొకరు పారిశ్రామికవేత్త కావాలన్నది నా ఆకాంక్ష. పేదలందరికీ ఇళ్లు కల్పించే బాధ్యత తీసుకున్నాం. 5.50లక్షల మందికి ఇళ్లు పూర్తిచేసి ఇచ్చాం. మరో 5.50 లక్షల ఇళు పూర్తిచేసి ఇస్తాం. మరో 3 లక్షల ఇళ్లకు ఈ నెలలోనే శంకుస్థాపన చేస్తాం." "పూర్వం రుషులు యజ్ఞాలు, రాజులు యాగాలు చేసినపుడు రాక్షసులు వచ్చి అడ్డుకునేవారు. గొడ్డలి పార్టీ కూడా అదే చేస్తోంది. కూటమి వచ్చాక విజయవాడ-గుంటూరు నగరాల మధ్య భూముల విలువలు పెరిగాయి. రేపు ఇన్నర్ రింగ్ రోడ్డు వస్తుంది. తర్వాత అవుటర్ రింగ్‌రోడ్డు వస్తుంది. విశాఖపట్నం నుంచి చెన్నై వరకు ఫోర్ లైన్ రైల్వే లైన్లు వస్తాయి.

# మెహదీపట్నంలో DrCarva హోమియోపతి తన 57వ క్లినిక్ ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (వన్‌నేషన్): మెహదీపట్నం, టోలీచౌకీ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు వ్యక్తిగతీకరించిన మరియు అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణ సేవలను అందించే దిశగా మరో కీలక అడుగు వేస్తూ, ఐతీఝుతీవ హోమియోపతి హైదరాబాద్‌లోని మెహదీపట్నంలో తన 57వ క్లినిక్‌ను ప్రారంభించింది.



ఐతీఝుతీవ హోమియోపతి – మెహదీపట్నం క్లినిక్‌ను హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) శ్రీ బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఐతీఝుతీవ గ్రూప్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ డాక్టర్ A.M.రెడ్డి సమక్షంలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాంపల్లి ఎమ్మెల్యే శ్రీ మహమ్మద్ మజిద్ హుస్సేన్ గారు మరియు యాకుత్‌పురా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శ్రీ యాసర్ అరాఫత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ గారు, మెహదీపట్నం, టోలీచౌకీ మరియు సమీప ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. స్థానిక ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని మరియు వైద్య సలహాలు కోరే వారికి ఉచిత సంప్రదింపులు (consultations) అందించాలని ఆయన డాక్టర్ A.M. రెడ్డిని కోరారు. ఈ అభ్యర్థనకు స్పందిస్తూ, స్థానిక ప్రజల ఆరోగ్య అవసరాలకు DrCarva హోమియోపతి అండగా ఉంటుందని డాక్టర్ A.M. రెడ్డి హామీ ఇచ్చారు. అలాగే, యాంటీబయాటిక్స్ అధిక వినియోగం మరియు వాటి వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ప్రస్తావిస్తూ, వైద్యుని సలహా మరియు ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్ వాడవద్దని ప్రజలకు సూచించారు. 30 రోజుల పాటు




ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించిన ఆయన, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ భార్గవి వివిధ చర్మ వ్యాధులు, చర్మానికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు, వాటి లక్షణాలు, చికిత్స మరియు సరైన సమయంలో వైద్యుడిని సంప్రదించడం, తగిన ఆరోగ్య సలహాలు పొందడం యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. DrCarva హోమియోపతి – మెహదీపట్నం క్లినిక్ వైద్యురాలు డాక్టర్ ఆఫ్రీన్, గ్రాజూణ మరియు దానికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు, వాటి సాధారణ లక్షణాలు మరియు సరైన వైద్య సంప్రదింపుల ప్రాముఖ్యత గురించి వివరించారు. డాక్టర్ నీరజ శ్వాసకోశ వ్యాధుల గురించి, ముఖ్యంగా ఆస్తమా మరియు కాలానుగుణ శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల గురించి, వాతావరణ మరియు కాలానుగుణ మార్పులు శ్వాసకోశ ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో, అలాగే సరైన జాగ్రత్తలు తీసుకోవలసిన ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. మెహదీపట్నం, టోలిచౌకి మరియు పరిసర ప్రాంతాల నివాసితులకు హోమియోపతి ద్వారా కరుణామయమైన మరియు వ్యక్తిగతీకరించిన ఆరోగ్య సంరక్షణను చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ కొత్త క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్లినిక్ ప్రతి రోగి యొక్క వ్యక్తిగత అవసరాలపై దృష్టి సారించి హోమియోపతి సంప్రదింపు లు మరియు ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డాక్టర్‌కేర్ గ్రూప్ వైద్యులు, బృంద సభ్యులు, స్థానిక ప్రముఖులు, శ్రేయోభిలాషులు మరియు ఆహ్వానిత అతిథులు హాజరయ్యారు

# మూడు రోజుల ప్రాక్టికల్ తరగతులతో జర్నలిజం విద్యార్థుల్లో నూతన ఉత్సాహం

**- డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో ఎం.ఏ. జర్నలిజం మూడో బ్యాచ్ ప్రాక్టికల్ తరగతులు పూర్తి**



హైదరాబాద్, సెప్టెంబర్ 30 (వన్ నేషన్): డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఎం.ఏ. జర్నలిజం ప్రథమ సంవత్సరం ద్వితీయ సెమిస్టర్‌కు చెందిన మూడో బ్యాచ్ విద్యార్థుల మూడు రోజుల ప్రాక్టికల్ తరగతులు విజయవంతంగా ముగిశాయి. ఈ శిక్షణ కార్యక్రమంలో హెచ్‌ఓడీ సునీల్ కుమార్, ఫ్యాకల్టీ రమేష్ పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు.

మూడు రోజుల ప్రాక్టికల్ తరగతుల్లో తరగతి గదిలో నేర్చుకున్న జర్నలిజం సిద్ధాంతాలను ఆచరణాత్మకంగా అర్థం చేసుకునే విధంగా వివిధ అంశాలను వివరించారు. ముఖ్యంగా వార్తా సేకరణ, వార్తా నిర్మాణం, హెడ్‌లైన్ రైటింగ్, ఇన్వర్టెడ్ పిరమిడ్ విధానం, వార్తా ప్రాధాన్యత, న్యూస్‌పేపర్ లేఅవుట్, డిజైన్, కలర్ వినియోగం,




కాంట్రాస్ట్, వైట్ స్పేస్, యూనిటీ అండ్ హార్మనీ వంటి అంశాలను ప్రాక్టికల్ ఉదాహరణలతో విశ్లేషించారు.

వార్తా కథనంలో ముఖ్యమైన సమాచారాన్ని ముందుగా అందించడం, పాఠకుడి దృష్టిని ఆకర్షించేలా హెడ్‌లైన్ రూపొందించడం, వార్తలోని వివిధ అంశాలకు తగిన ప్రాధాన్యత కల్పించడం వంటి విషయాలను విద్యార్థులు అభ్యసించారు. అలాగే న్యూస్‌పేపర్ పేజీ రూపకల్పనలో రంగుల సమన్వయం, విజువల్ హైరార్కీ, వైట్ స్పేస్, ఫాంట్ల వినియోగం, చిత్రాలు--టెక్స్ట్ మధ్య సమతుల్యత వంటి అంశాల ప్రాముఖ్యతను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా హెచ్‌ఓడీ సునీల్ కుమార్, ఫ్యాకల్టీ రమేష్ ప్రాక్టికల్ జర్నలిజంలో అవసరమైన నైపుణ్యాలు, వార్తను సమర్థవంతంగా ప్రజలకు అందించే విధానం, ఆధునిక మీడియా రంగంలో అవసరమైన సృజనాత్మక దృక్పథంపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.

మూడు రోజుల ప్రాక్టికల్ తరగతులు విద్యార్థులకు జర్నలిజం ప్రక్రియను మరింత లోతుగా అర్థం చేసుకోవడంతో పాటు వార్తా రచన, పేజీ డిజైన్, విజువల్ కమ్యూనికేషన్ మరియు ప్రాక్టికల్ జర్నలిజంపై అవగాహనను పెంచే అవకాశాన్ని కల్పించాయి.

# హృదయ పీఠిక - సహృదయ వాటిక

**-ముందుమాటలకే ఒక సాహిత్య చిరునామా - డా. పెరుక రాజు..**




హైదరాబాద్, సెప్టెంబర్ 30 (వన్‌నేషన్): ఒక పుస్తకానికి పీఠిక సింహద్వారం. అది పాఠకుడిని రచనలోకి ఆహ్వానించడమే కాదు రచయిత అంతరంగానికి అద్దం పడుతుంది, గ్రంథంలోని భావసంపదకు తొలి వెలుగు చూపుతుంది. మంచి ముందుమాట పుస్తక పరిచయంతోనే ఆగిపోదు రచనను ఏ దృష్టితో చూడాలో సూచిస్తూ పాఠకుడి చేతిలో ఒక దీపాన్ని ఉంచుతుంది. అయితే కాలప్రవాహంలో ఎన్నో విలువైన పీఠికలు ఆయా పుస్తకాల పుటలకే పరిమితమైపోతుంటాయి. అలా చెల్లాచెదురుగా ఉన్న అక్షర దీపాలను ఒకచోట చేర్చి, వాటికే ఒక ప్రత్యేక అస్తిత్వాన్ని కల్పించాలనే వినూత్న సాహిత్య సంకల్పానికి అక్షరరూపమే 'హృదయ పీఠిక'.

ఇది కేవలం ముందుమాటల సంకలనం కాదు ఒక సుదీర్ఘ సాహిత్య ప్రస్థానానికి అక్షర దర్పణం. వివిధ సందర్భాల్లో వెలువడిన కవితా, కథా, వ్యాస గ్రంథాలకు సాహితీవేత్తలు రాసిన పీఠికలను ఒకేచోట చదివే అరుదైన అవకాశాన్ని ఈ గ్రంథం కల్పిస్తోంది.

# పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా శాంసన్ జార్జ్ నియామకం



మేడిపల్లి /సెప్టెంబర్ 30/వన్ నేషన్ : మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ జోన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ 10వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మేడికొండ శాంసన్ జార్జ్ నియమితుల య్యారు. ఈ మేరకు బుధ వారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు వజ్రే ష్ యాదవ్ చేతుల మీదుగా శాంసన్ జార్జ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శాంసన్ జార్జ్‌ను మేడ్చల్ మల్కా జ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య, డిసిసి అధ్య క్షులు వజ్రేష్ యాదవ్ తది తరులు అభినందించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్య తలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు శాంసన్ జార్జ్ కృతజ్ఞతలు తెలిపారు. డిసిసి కార్యదర్శి జితేందర్ రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు వి. ప్రభాకర్ రెడ్డి, 10వ డివి జన్ అధ్యక్షులు బండి శ్రీరా ములు గౌడ్, 9వ డివిజన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కొల్తూరి సాయి, వి. పరమే ష్, మాణికుమార్, సంతోష్ బిళ్ళనూరు, కమలాకర్ మేడికొండ, రావుల చంద్ర శేఖర్ తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శాంసన్ జార్జ్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి తనవంతు పూర్తి కృషి చేస్తానని, పీర్జాది గూడ 10వ డివిజన్ అభివృ ద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.డివిజన్ లోని కాలనీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కా రం కోసం సంబంధిత అధికా రులతో మాట్లాడి కృషి చేస్తా నని హామీనిచ్చారు.

# అక్టోబర్ 1 నుంచి 'మీడియేషన్ ఫర్ ది నేషన్ 3.0' ప్రత్యేక డ్రైవ్

**- రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కర్ణకుమార్ ప్రకటన**



రంగారెడ్డి, సెప్టెంబర్ 30(వన్ నేషన్) : దేశంలో పేరుకుపోయిన కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది అక్టోబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు 'మీడియేషన్ ఫర్ ది నేషన్ 3.0' అనే ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కర్ణకుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు (లిటిగంట్స్), న్యాయవాదులు మరియు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ డ్రైవ్ ద్వారా ముఖ్యంగా వైవాహిక వివాదాలు, కుటుంబ తగవులు, వాణిజ్య మరియు ఆర్థిక వివాదాలు, అలాగే ఆస్తి, భూ వివాదాలను మధ్యవర్తిత్వం (మధ్యవర్తుల) ద్వారా పరిష్కరించడం జరుగుతుంది. ఈ వివాదాల పరిష్కారానికి మీడియేషన్ సెంటర్ ద్వారా ప్రత్యేకంగా మీడియేటర్లను నియమిస్తారు. వీరికి ముందస్తుగా 40 గంటల పాటు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. ప్రస్తుతం దేశంలో దాదాపు 4 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సాధారణ న్యాయస్థానాల ద్వారా వీటి పరిష్కారానికి సంవత్సరాల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో మీడియేటర్ల కౌన్సెలింగ్ ద్వారా ఇరు పక్షాలకు ఆమోదయోగ్యమైన రీతిలో సమయం, డబ్బు ఆదా అయ్యేలా కేసులను త్వరగా సెటిల్ చేసుకోవచ్చని చైర్మన్ వివరించారు. న్యాయవాదులు, కక్షిదారులు పరస్పర అంగీకారంతో కేసులను ముగించుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పవన్ కుమార్ పాల్గొన్నారు.

# యువత ఉద్యోగాల కల సాకారం చేస్తాం

(1వ పేజీ తరువాయి)

ప్రశ్నించే వారికి కొంత బాధ్యత ఉండాలన్నారు. రాజకీయ పార్టీగా టీడీపీ కూడా సర్‌కు సంబంధించిన వివిధ అంశాలపై ఎప్పటికప్పుడు వివరణ కోరిందని, ఎన్నికల సంఘం ఇచ్చిన వివరణను టీడీపీ పరిశీలించిందని తెలిపారు. అది సక్రమంగానే ఉందని టీడీపీ భావిస్తోందని చెప్పారు. ప్రతి ఎన్నికల్లో బీజేపీ గెలిచేందుకు జ్ఞానేశ్ కుమార్‌ను నియమించారన్న ఆరోపణలపై స్పందిస్తూ.. అలా అయితే కేరళం, తెలంగాణల్లో బీజేపీ ఎందుకు ఓడిపోయిందని ప్రశ్నించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరూ ఓటర్ల జాబితాలో ఉండటం చాలా ముఖ్యమన్నారు.

# మేడిపల్లిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

## 9 కేసులు ఛేదించిన పోలీసు లు, రూ.2.5 లక్షల సొత్తు స్వాధీనం



**మేడిపల్లి /సెప్టెంబర్ 30/వన్ నేషన్ :** మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పోలీసులు నేరాలను అరికట్టడంలో మరో విజ యం సాధించారు. తమ స్టేషన్ పరిధిలో నమోదైన పలు దొంగతనం కేసులకు సంబంధించి ఒక నిందితుడి ని అదుపులోకి తీసుకున్నా రు. ఈ దర్యాప్తులో భాగంగా నిందితుడి నుంచి మొత్తం 9 కేసులను ఛేదించడంతో పాటు, సుమారు రూ.2,50,000/- విలువ చేసే ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. నిందితుడిని బబ్లు పాశ్వాన్ (తండ్రి: చోటు పాశ్వాన్, వయస్సు: 45 సంవత్సరా లు)గా గుర్తించారు. కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఇతని స్వస్థలం జార్ఖండ్ రాష్ట్రం గిరిడిహ్ జిల్లా, దావథాన్ కాగా, ప్రస్తుతం ఇతను జీడిమెట్ల పరిధిలోని చింతల్, షా సినిమా థియేటర్ వెనుక భాగంలో ఉన్న గణేష్ నగర్ లో నివసిస్తున్నాడు. నింది తుడి నుంచి పోలీసులు నాలుగు ద్విచక్ర వాహనాల ను, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ. 2,50,000/- ఉంటుందని అంచనా వేశా రు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తూ, నేరాలను ఛేదించ డంలో ప్రతిభ కనబరిచిన మేడిపల్లి పోలీస్ స్టేషన్ అధికారులను మరియు సిబ్బందిని మల్కాజిగిరి కమిషనరేట్ ఉన్నతాధికారు లు అభినందించారు.

# డాక్టర్ తులం వెంకటేశ్వర్లకు ఘన నివాళులు

## ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు



**అమరావతి, సెప్టెంబర్ 30 (వన్‌నేషన్):** డాక్టర్ తులం వెంకటేశ్వర్లు కుచ్చెర్లపాడు సర్పంచ్ గా 1996-2001 వరకు వ్యవహరించారని నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవ సలహాదారులుగా ఎందరికో రాజకీయ గురువుగా వ్యవహరించారు. ఆయన సంస్మరణ సభ కుచ్చర్లపాడులో జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథులుగా నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు పాల్గొని ప్రసంగిస్తూ గ్రామాలలో ఆసుపత్రులేని కాలం నుండి సామాజిక దృక్పథంతో గ్రామాల వైద్యులుగా మంచి



పేరు తెచ్చుకున్న వ్యక్తి అని నిరాడంబరులు గొప్ప వ్యక్తిత్వం గల వారిని ఆయన లేని లోటు నాయీబ్రాహ్మణ కులానికే కాదు మొత్తం సమాజానికి తీరని లోటు అని కొనియాడారు. తులం వెంకటేశ్వర్లు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన వారిలో నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ నాయి బ్రాహ్మణ సంఘ సీనియర్ నాయకులు శివలింగ ప్రసాద్ గుంటూరు జిల్లా నాయీబ్రాహ్మణ జేఏసీగుంటూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొండూరు శివశంకరరావు చందర్లపాటి నాని గండికోట రమేష్ మున్నంగి సత్యనారాయణ ఎం ఉమామహేశ్వరరావు అన్నవరపు సురేష్ తదితరులు ఉన్నారు.

# అత్యవసర సమయంలో ఆపరేషన్ కొరకై రక్తం అందచేసిన సామాజిక కార్యకర్త చేపూరి శంకర్



**ఎల్బీనగర్ ప్రతినిధి,వన్ నేషన్, సెప్టెంబర్ 30:** సూర్యాపేట కు చెందిన గాజుల పున్నమ్మ బంధువులతో కలసి ద్విచక్ర వాహనంపై వెళు ండగా..నేరేడుపల్లి వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగాఎదురుగా వస్తున్న డీసీఎం వచ్చి కాలుకు ఢీకొనడంలో కాలు మొత్తం విరిగిపోయింది. డాక్టర్ల సలహా మేరకు ఆమెను హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పటల్ కి తీసుకెళ్లారు. నిమ్స్ ఆసుపత్రి డాక్టర్లు బ్లడ్ ఎమర్జెన్సీ ఉందని సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ కు ఫోన్ చేయగానే 20 నిమిషాల్లో ఓ, నెగటివ్ బ్లడ్ ను రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నుండి ఉచితంగా అందజేయడం ద్వారా పున్నమ్మకు సర్జరీ చేశారు. పున్నమ్మ కుటుంబ సభ్యులు శంకర్ కు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవసేవే మాధవసేవ అని, మదర్ తెరిస్సా స్పూర్తితో ఎంతోమందికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుతున్నామని చేపూరి శంకర్ తెలిపారు.

# ట్రావెల్స్ బస్సు బోల్తా.. 11మందికి గాయాలు

## - నిద్రమత్తులో ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ప్రమాదం.. - సూర్యాపేట జిల్లాలో ఘటన




**మోతె, సెప్టెంబర్ 30 (వన్‌నేషన్):** హైదరాబాద్ నుంచి విశాఖపట్టణం వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. మంగళవారం అర్ధరాత్రి సూర్యాపేట జిల్లా మోతె మండలం హుస్సేనాబాద్ శివారులో జరిగిన ఈ ప్రమాదంలో 11 మందికి గాయాలయ్యాయి. మోతె ఎస్సై లచ్చిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మైత్రి ట్రావెల్స్‌కు చెందిన స్లీపర్ బస్సు 33 మంది ప్రయాణికులతో విశాఖపట్టణానికి బయలుదేరింది. మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో హుస్సేనాబాద్ శివారులోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే, డ్రైవర్ నిద్రమత్తులో ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. దీంతో బస్సు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న గోతిలో పడిపోయింది.

# ప్రాజెక్టుల పూర్తిపై రాజీలేదు!

## - నీటిభద్రతే లక్ష్యంగా సమగ్ర ప్రణాళిక: సీఎం చంద్రబాబు - పక్కాగా ఇరిగేషన్ క్యాలెండర్ అమలు - జలధార, జలహారతిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి: బాబు



**అమరావతి, సెప్టెంబర్ 30 (వన్‌నేషన్):** వివిధ రంగాలకు నీటి భద్రతే లక్ష్యంగా సమగ్ర నీటి ప్రణాళిక రూపొందించాలని, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన జలవనరుల శాఖపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తాగునీరు, సాగునీరు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమగ్ర ప్రణాళిక తయారుచేయాలన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు మొదలుకొని.. పంట కాల్వల వరకూ పూర్తి స్థాయి ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో ఎత్తిపోతల పథకాలు, మైక్రో ఇరిగేషన్, హైడల్ విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ క్యాలెండర్‌ను పక్కాగా అమలు చేయాలని చెప్పారు. ఇందులో పొందుపరిచిన ప్రాధాన్య ప్రాజెక్టులను రూ.35 వేల కోట్లతో పూర్తిచేయడానికి సంకల్పించామని గుర్తుచేశారు. క్యాలెండర్‌లో నిర్దేశించుకున్న విధంగా ప్రాజెక్టు పనులను చేపట్టాలని స్పష్టం చేశారు. విశాఖ నగర వాసుల తాగునీరు, పారిశ్రామిక నీటి అవసరాలను తీర్చేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా కణితి బాలెన్సింగ్ రిజర్వాయర్ వరకు గోదావరి జలాలను నిరంతరాయంగా తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అలాగే జలాశయాల నుంచి విశాఖ పరిధిలోని ప్రాంతాలకు క్రమం తప్పకుండా నీరందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలవరం ఆర్ అండ్ ఆర్, భూసేకరణ పురోగతిపై సీఎం ఆరా తీశారు. వచ్చే మార్చి నాటికి ప్రాజెక్టు పనులన్నీ పూర్తి కావలసిందేనని స్పష్టం చేశారు. ఎక్కడా ఇబ్బందులు రాకూడదన్నారు. ప్రాజెక్టును పర్యాటకంగానూ అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఎడమ ప్రధాన కాలువ ద్వారా తరలించే నీటితో వీలైనంత మేరకు అనకాపల్లి జిల్లాలోని రిజర్వాయర్లను పూర్తి స్థాయిలో నింపాలన్నారు. జల సంరక్షణనూ ప్రజా ఉద్యమంగా మలచాలని సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణం.. వాటితో కలిగే ప్రయోజనాలు.. నీటి ప్రాధాన్యంపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవాలన్నారు. జలధార, జలహారతి వంటి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, భూగర్భ జలాల పెంపుతో కలిగే లాభాలను వివరించి ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. సమీక్షలో జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, జలవనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి తీపికబురు అందింది. పెండింగ్‌లో ఉన్న చింతలపూడి ఎత్తిపోతల పథకానికి ఈ ఏడాది జూలైలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల మేరకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం రాష్ట్రం పరిధిలోనిదే కావడంతో రాష్ట్రస్థాయిలో అటవీ, పర్యావరణ శాఖ అనుమతులు తీసుకుంటే సరిపోతుందని బుధవారం ఆదేశాలు జారీ చేసింది. 2022 నాటికే 'టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్- టీవోఆర్' ఆమోదం పొందినందున.. చింతలపూడి ఎత్తిపోతలకు రాష్ట్ర స్థాయిలోనే పర్యావరణ అటవీ అనుమతులు ఇవ్వవచ్చని తన ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది. ఈ ఆదేశాలను బుధవారం సమీక్ష సందర్భంగా జల వనరుల శాఖ ప్రత్యేక సీఎస్ శశిభూషణ్ కుమార్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వచ్చే ఏడాది జూన్ నాటికి కాలువ పనులు పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ పథకానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.4500 కోట్ల దాకా వ్యయం చేసింది. మరో రూ.2500 కోట్లు ఖర్చు చేస్తే దీనిని పూర్తిచేసి 5.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని జల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు.

# అమెరికా, సింగపూర్‌లలో కేటీఆర్ పెట్టుబడులు

(1వ పేజీ తరువాయి)

తాను నానక్‌రామ్‌గూడ రాళ్ల సందుల్లో బతుకుతున్నామన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నడు. అవలీలగా అబద్ధాలు చెబుతున్నడు. జన్వాడ, శంకర్‌పల్లి, మొయినాబాద్‌లలోని కేటీఆర్, ఆయన చెల్లెలు, ఆయన బావ ఫాంహౌస్‌లు, ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ సరిపోకపోతే.. హైటెక్ సిటీ పక్కన ఉన్న దక్కన్ సెరాయ్ హోటల్లో కలిసుండొచ్చు కదా?" అని రేవంత్ అన్నారు. కేటీఆర్‌కు ఉన్న మూడు దక్కన్ సెరాయ్ హోటళ్లలో.. ఒక్కో హోటల్లో 190 రూములు ఉన్నాయని, కేసీఆర్ కుటుంబంతోపాటు వారి జాతి మొత్తం వచ్చినా ఆ హోటల్లోని రూములు సరిపోతాయని వ్యాఖ్యానించారు. ఈ వివరాలను 'పార్ట్- 2'లో కూర్చోబెట్టి అడుగుదామనే అసెంబ్లీలో చెప్పలేదన్నారు.

"కేటీఆర్‌కు వందల ఎకరాల భూములు, జూబ్లీ హిల్స్, బంజారా హిల్స్‌లో బంగళాలు ఉన్నాయి. అమెరికా, సింగపూర్‌లలో పెట్టుబడులూ ఉన్నాయి. ఒకనాటి దుబాయి పాస్‌పోర్ట్ బ్రోకర్ కొడుక్కి.. ఇన్ని వేల కోట్ల ఆస్తులు ఎట్ల వచ్చినయి? సిరిసిల్ల నుంచి దుబాయికి వెళ్లిన కార్మికుల బతుకులు ఎట్లున్నయి? సిరిసిల్ల ఓట్లు.. పచ్చనోట్లుగా మారి వేల కోట్ల విలువైన ఆస్తులు ఎట్ల వచ్చినవో ఒక్కసారి ఆలోచన చేయండి" అంటూ సిరిసిల్ల ప్రజల్ని ఉద్దేశించి రేవంత్ అన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ,** RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**